Telugu vratalu -
www.greatertelugu.com

# మత్స్య ద్వాదశీ వ్రతకల్పము

**భూశుద్ధి :**

ఇంటిలో ఈశాన్య మూలలలో స్థలమును శుద్ధి చేసి, అలికి, బియ్యపు పిండితోగాని, రంగుల చూర్ణములతో గాని, ముగ్గులు పెట్టి, దైవస్థాపన నిమిత్తమై ఒక పీటను వేయాలి. పీట మరీ ఎత్తుగాగాని, మరీ పల్లముగా గానీ ఉండకూడదు. పిదప ఆ పీటకు కూడా చక్కగా పసుపురాసి, కుంకుమతో బొట్టుపెట్టి, వరి పిండి (బియ్యపుపిండి) తో ముగ్గు వేయాలి. సాధారణంగా అష్టదళపద్మాన్నే వేస్తారు. పూజ చేసేవారు తూర్పుముఖంగా కూర్చోవాలి. ఏ దైవాన్ని పూజింజబోతున్నారో ఆ దైవంయొక్క ప్రతిమనుగాని, చిత్రపటమునుగాని ఆ పీటపై ఉంచాలి. ముందుగా పసుపుతో గణపతిని తయారు చేసి (పసుపును షుమారు అంగుళం సైజులో త్రికోణ ఆకృతిలో ముద్దగాచేసి), దానికి కుంకుమ బొట్టు పెట్టి, పిదప ఒక పళ్ళెంలోగాని, క్రొత్త తుండుగుడ్డమీదగాని బియ్యం పోసి దానిపై ఒక తమలపాకునుంచి, అందు పసుపు గణపతినుంచి అగరువత్తులు వెలిగించాలి. ఇపుడు పూజకు కావలసిన వస్తువులను అమర్చుకోవాలి. దీపారాధన నైఋతి దిశలో చేయవలెను.

**దీపారాధనకు కావలసిన వస్తువులు - దీపారాధన విధానము :**

దీపారాధన చేయుటకు కుంది (ప్రమిద) వెండిదిగాని, ఇత్తడిదిగాని, మట్టిదిగాని వాడవచ్చును. కుందిలో 3 అడ్డవత్తులు 1 కుంభ వత్తి (మధ్యలో) వేసి నూనెతో తడుపవలెను. ఇంకొక అడ్డవత్తి నూనెతో తడిపి ఏకహారతిలో (కర్పూర హారతికి వాడే వస్తువు) వేసి ముందుగా ఏకహారతిలో వేసిన వత్తిని అగ్గిపుల్లతో వెలిగించి, వెలిగించిన వత్తితో కుందిలోని 1 అడ్డవత్తి 1 కుంభవత్తి వెలిగించవలెను. తర్వాత చేయి కడుక్కుని నూనె కుంది నిండావేసి పిదప ఆ కుందికి మూడు చోట్ల కుంకుమ అలంకారము చేయవలెను. తర్వాత అక్షతలు వేసి దీపారాధనను లక్ష్మీస్వరూపముగా భావించి నమస్కారము చేయవలెను. కుందిలో మిగిలిన రెండు అడ్డవత్తులు పూజా సమయంలో ధూపము చూపిన తరువాత దీపము చూపించుటకు వాడవలెను. దీపారాధనకు నువ్వులనూనెగాని, కొబ్బరినూనెగాని, ఆవునెయ్యిగాని వాడవచ్చును. ఈవిధంగా దీపం వెలిగించి ఘంటను వాయిస్తూ నమస్కరించి ఈ క్రింది శ్లోకమును చదువుకొనవలెను.

**ఘంటానాదము :**

శ్లో॥ ఆగమార్థంతు దేవానాం గమనార్థంతు రక్షసామ్
కుర్యాద్ఘంటారవం తత్ర దేవతా హ్వాహనలాంఛనమ్

Telugu vratalu -
www.greatertelugu.com


మనము ఆచమనము చేసినటువంటి పంచపాత్రలోని నీళ్లు దేవుని పూజకు వినియోగించరాదు. పూజకు విడిగా ఒకగ్లాసుగాని, చెంబుగాని తీసుకొని దానిలో శుద్ధ జలమును పోసి ఆ చెంబునకు కలశారాధన చేసి ఆ నీళ్లు మాత్రమే దేవుని పూజకు ఉపయోగించవలెను.

**పూజకు కావలసిన వస్తువులు :**

తులసీ సహిత విష్ణువు (ఏ వ్రతమును (పూజను) ఆచరించుచున్నామో ఆ దేవుని యొక్క బొమ్మ (ప్రతిమ) (తమ శక్తికొలది బంగారముతోనైనను, వెండితోనైనను లేక మట్టితోనైనను తీసుకొనవలెను), లేదా చిత్రపటము, మండపమునకు మామిడి ఆకులు, అరటి మొక్కలు, కొబ్బరికాయలు, పళ్లు, పువ్వులు, పసుపు, కుంకుమ, గంధం, హారతి కర్పూరం, అక్షతలు, అగ్గిపెట్టె, అగరువత్తులు, వస్త్ర, యజ్ఞోపవీతములు, తోరములు (తెల్లని దారమునకు పసుపురాసి 9 వరుసలు (పోగులు) వేసి 9 చోట్ల పువ్వులతో కట్టి, ఈ తోరములను తులసీ సహిత విష్ణునికి పూజచేసి పూజ చేసిన వారందరూ తమ కుడిచేతికి ధరిస్తారు.) ప్రత్యేక నివేదన (పిండివంటలు)

పిమ్మట యజమానులు (పూజచేసేవారు) ఈ దిగువ కేశవనామాలను స్మరిస్తూ ఆచమనం చేయాలి. ఈ నామములు మొత్తం 24 కలవు.

1. 'ఓం కేశవాయ స్వాహా' అని చెప్పుకుని చేతిలో నీరు తీసుకొని లోనికి తీసుకోవాలి.
2. 'ఓం నారాయణాయ స్వాహా' అనుకుని ఒకసారి
3. 'ఓం మాధవాయ స్వాహా' అనుకుని ఒకసారి జలమును పుచ్చుకోవలెను. తరువాత
4. 'ఓం గోవిందాయ నమః' అని చేతులు కడుగుకోవాలి.
5. 'విష్ణవే నమః' అనుకుంటూ నీళ్ళు త్రాగి, మధ్య వ్రేలు, బొటనవ్రేళ్లతో కళ్లు తుడుచుకోవాలి.
6. 'ఓం మధుసూదనాయ నమః' అని పై పెదవిని కుడినుంచి ఎడమకి నిమురుకోవాలి.
7. 'ఓం త్రివిక్రమాయ నమః' క్రింది పెదవిని కుడినుంచి ఎడమకి నిమురుకోవాలి.

8,9. 'ఓం వామనాయ నమః' 'ఓం శ్రీధరాయ నమః' ఈ రెండు నామాలు స్మరిస్తూ తలపై కొంచెం నీళ్లు చల్లుకోవాలి.

10. ఓం హృషీకేశాయ నమః ఎడమ చేతితో నీళ్లు చల్లాలి.
11. ఓం పద్మనాభాయ నమః పాదాలపై ఒక్కొక్క చుక్క నీరు చల్లుకోవాలి.
12. ఓం దామోదరాయ నమః శిరస్సుపై జలమును ప్రోక్షించుకోవలెను.

Telugu vratalu -
www.greatertelugu.com

13. ఓం సంకర్షణాయ నమః చేతివ్రేళ్లు గిన్నెలా వుంచి గడ్డము తుడుచుకోవలెను.
14. ఓం వాసుదేవాయ నమః వ్రేళ్లతో ముక్కును వదులుగా పట్టుకోవలెను.
15,16. ఓం ప్రద్యుమ్నాయ నమః ఓం అనిరుద్ధాయ నమః నేత్రాలు తాకవలెను.
17,18. ఓం పురుషోత్తమాయ నమః ఓం అధోక్షజాయ నమః రెండు చెవులూ తాకవలెను.
19,20. ఓం నారసింహాయ నమః ఓం అచ్యుతాయ నమః బొడ్డును స్పృశించవలెను.
21. ఓం జనార్దనాయ నమః చేతివ్రేళ్లతో వక్షస్థలం, హృదయం తాకవలెను.
22. ఓం ఉపేంద్రాయ నమః చేతి కొనతో శిరస్సు తాకవలెను.
23,24. ఓం హరయే నమః ఓం శ్రీకృష్ణాయ నమః కుడి మూపురమును ఎడమ చేతితో ను, ఎడమ మూపురమును కుడిచేతితోను,తాకవలెను.

ఆచమనము చేసిన తరువాత వెంటనే సంకల్పము చెప్పుకోవలెను.ఆచమనము అయిన తరువాత,కొంచెంనీరుచేతిలోపోసుకునినేలపైచిలకరించుతూ ఈ శ్లోకము పఠించవలెను.

శ్లో॥ ఉత్తిష్ఠంతు భూత పిశాచాః యేతే భూమిభారకాః
యేతేషామవిరోధేన బ్రహ్మకర్మ సమారభే ॥

ప్రాణాయామమ్య :

ఓం భూః - ఓం భువః ఓం సువః - ఓం మహః - ఓం జనః ఓం తపః - ఓగ్ ం సత్యం - ఓం తత్ సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహీధియోయోనః ప్రచోదయాత్ - ఓం ఆపోజ్యోతిరసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోం అని సంకల్పము చెప్పుకొనవలెను.

సంకల్పము : మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ముద్దిశ్య శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం శుభే శోభన ముహూర్తే ఆద్య బ్రహ్మణః (ఇక్కడ శ్రీ మహావిష్ణో రాజ్ఞయా అని కూడా చెప్పవచ్చు) ద్వితీయ పరార్థే శ్వేత వరాహ కల్పే వైవస్వత మన్వంతరే కలియుగే ప్రథమపాదే జంబూ ద్వీపే భరతవర్షే భరత ఖండే మేరోర్దక్షిణ దిగ్భాగే శ్రీశైలస్య ఈశాన్య ప్రదేశే (మనకు శ్రీశైలము ప్రధాన క్షేత్రము కావున మనము శ్రీశైలమునకు ఏ దిక్కున ఉన్నామో ఆ దిక్కు చెప్పుకొనవలెను), కృష్ణా గోదావర్యోః మధ్యప్రదేశే (మనం ఏఏ నదులకు మధ్యన ఉన్నామో ఆయా నదుల పేర్లు చెప్పుకొనవలెను), శోభన గృహే (అద్దె ఇల్లు అయినచో వసతిగృహే అనియు, సొంత ఇల్లయినచో స్వగృహే అనియు చెప్పుకొనవలెను),

Telugu vratalu -
www.greatertelugu.com


........అయనే,(సంవత్సరమునకు రెండుఅయనములు-ఉత్తరాయణము, దక్షిణాయనము. జనవరి 15 మకర సంక్రమణం మొదలు జూలై 14 కర్కాటక సంక్రమణం వరకు ఉత్తరాయణము, జూలై 15 కర్కాటక సంక్రమణం నుండి మరల జనవరి 14 పెద్దపండుగ అనగా మకర సంక్రమణం వరకు దక్షిణాయనం. పూజచేయునపుడు ఏ అయనము జరుగుచున్నదో దానిని చెప్పవలెను) ...... ఋతుః, (వసంత, గ్రీష్మ, వర్ష మొ॥ ఋతువులలో పూజ సమయములో జరుగుచున్న ఋతువు పేరు) ........మాసే, (చైత్ర, వైశాఖ మొ॥ పన్నెండు మాసములలో పూజ సమయములో జరుగుచున్న మాసం పేరు) .....పక్షే, (నెలకు రెండు పక్షములు పౌర్ణమికి ముందు శుక్లపక్షము, అమావాస్యకు ముందు కృష్ణపక్షములు వీటిలో పూజ జరుగుచున్న సమయమున గల పక్షము పేరు) .....తిథౌ, (ఆరోజు తిథి) ....వాసరే (ఆరోజు ఏ వారమనదీ చెప్పుకొని) శుభనక్షత్రే, శుభయోగే, శుభకరణే ఏవం గుణ విశేషణ విశిష్ఠాయాం శుభతిథౌ మమ ఉపాత్త సమస్త దురితక్షయద్వారా శ్రీతులసీ సహిత విష్ణు ముద్దిశ్య శ్రీతులసీ సహిత విష్ణు ప్రీత్యర్థం పురుషులైనచో శ్రీమాన్ ....... గోత్రస్య..... నామధేయః, శ్రీమత్యః,గోత్రస్య,నామధేయస్య అనియు, స్త్రీలైనచో శ్రీమతి, గోత్రవతి, నామధేయవతి,శ్రీమత్యాః, గోత్రవత్యాః, నామధేయవత్యాః అనియు (పూజచేయువారి గోత్రము, నామముచెప్పి)నామధేయస్యాః ధర్మపత్నీ సమేతస్య (పురుషులైనచో) మమ సహకుటుంబస్య, క్షేమ స్థైర్య వీర్య విజయ అభయ ఆయురారోగ్య ఐశ్వర్యాభి వృద్ధ్యర్థం, ధర్మార్థ కామ మోక్ష ఫలపురుషార్థ సిద్ధ్యర్థం, పుత్రపౌత్రాభి వృద్ధ్యర్థం సకలవిధ మనోవాంఛాఫలసిద్ధ్యర్థం, శ్రీ తులసీ సహిత విష్ణు ముద్దిశ్య తులసీ సహిత విష్ణు ప్రీత్యర్థం (ఏ దేవుని పూజించుచున్నామో ఆదేవునియొక్క పేరు చెప్పుకొని) సంభవద్భిరుపచారైః సంభవతానియమేన సంభవతా ప్రకారేణ యావచ్ఛక్తి (నాకు తోచిన రీతిలో, నాకు తోచిన నియమములతో, నాకు తోచిన విధముగా, భక్తి శ్రద్ధలతో సమర్పించుకొంటున్న పూజ) ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే. తదంగ కలశపూజాం కరిష్యే ॥ పిదప కలశారాధనను చేయవలెను.

**కలశపూజను గూర్చిన వివరణ :**

వెండి, రాగి, లేక కంచు గ్లాసులు (లేదా పంచపాత్రలు) రెండింటిలో శుద్ధ జలమును తీసుకొని ఒకదానియందు ఉద్ధరిణిని, రెండవదానియందు అక్షతలు, తమలపాకు, పువ్వు ఉంచుకొనవలెను. రెండవపాత్రకు బయట మూడు వైపులా గంధమును వ్రాసి కుంకమను అద్దవలెను.

Telugu vratalu -
www.greatertelugu.com


ఇట్లు చేయునపుడు గ్లాసును గుండ్రముగా త్రిప్పుచూ గంధమును గాని, కుంకుమనుగాని పూయరాదు. గంధమును ఉంగరపు వేలితో పూయవలెను. కుంకుమ అక్షతలు వగైరా బొటన, మధ్య, ఉంగరపు వ్రేళ్లను కలిపి సమర్పించవలెను. యజమానులు (ఒక్క రైతే ఒకరు, దంపతులైతే ఇద్దరూను) ఆ కలశాన్ని కుడిచేతితో మూసివుంచి, ఇలాఅనుకోవాలి. ఈ విధముగా కలశమును తయారుచేసి పూజను చేయునపుడు మొదటగా శ్లోకమును చదువవలెను.

మం॥ కలశస్య ముఖే విష్ణుః కంఠే రుద్రస్సమాశ్రితః
మూలే తత్ర స్థితో బ్రహ్మమధ్యేమాతృ గణాస్మృతాః ॥
ఋగ్వేదో థ యజుర్వేదస్సామవేదోహ్యథర్వణః
అంగైశ్చ సహితాస్సర్వే కలశాంబు సమాశ్రితాః
శ్లో॥ గంగైచ యమునేచైవ కృష్ణే, గోదావరి, సరస్వతీ,
నర్మదా సింధుకావేర్యౌ జలేస్మిన్ సన్నిధిం కురు ॥

ఇక్కడ ఇలా శ్లోకము ముగిసిన తరువాత ఆయాతు శ్రీ తులసీ సహిత విష్ణు. (ఏ దేవుని పూజైతే చేస్తున్నామో ఆ దేవుని పేరును చెప్పవలెను) పూజార్థం మమ దురితక్షయకారకాః కలశోదకేన ఓం దేవం సంప్రోక్ష్య (కలశమందలి ఉదకమును దేవునిపై చల్లాలి), ఓం ఆత్మానం సంప్రోక్ష్య అని (ఆ నీటిని తనపై చల్లుకోవాలి) ఓం పూజా ద్రవ్యాణి సంప్రోక్ష్య (పూజాద్రవ్యములపై కూడా చల్లాలి) కలశమందలి నీటిని పై మంత్రం చదువుతూ పువ్వుతోగాని, ఆకుతోగానీ చల్లాలి.

మార్జనము :

ఓం అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాంగతోపివా
యస్స్మరే త్పుండరీకాక్షం సబాహ్యాభ్యంతరశ్శుచిః ॥

అని పిదప కాసిని అక్షతలు, పసుపు, గణపతిపై వేసి, ఆయనను తాకి నమస్కరించి ప్రాణప్రతిష్ఠాపన చేయవలెను. ప్రాణప్రతిష్ఠ అనగా శ్రీ మహా గణాధిపతయేనమః ప్రాణప్రతిష్ఠాపన ముహూర్తస్సుముహూర్తోస్తు తథాస్తు. తరువాత ఇలా చదువుతూ విఘ్నేశ్వరునికి నమస్కరించవలెను.

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వవిఘ్నోపశాంతయే ॥
సుముఖశ్చైక దంతశ్చ కపిలో గజకర్ణకః

Telugu vratalu - www.greatertelugu.com


లంబోదరశ్చ వికటో విఘ్నరాజో వినాయకః
ధూమకేతు ర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః
వక్రతుండ శ్శూర్పకర్ణో హేరంబః స్కంధపూర్వజః
షోడశైతాని నామాని యఃపఠేచ్ఛృణుయాదపి
విద్యారంభే వివాహేచ ప్రవేశే నిర్గమే తథా
సంగ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్య నజాయతే ॥

పిదప షోడశోపచార పూజను చేయవలెను. షోడశోపచారములనగా ఆవాహన, ఆసనం, అర్ఘ్యం, పాద్యం, ఆచమనీయం, స్నానం, వస్త్రం, యజ్ఞోపవీతం, గంధం, పుష్పం, ధూపం, దీపం, నైవేద్యం, తాంబూలం, నమస్కారం, ప్రదక్షిణములు మొదలగునవి.

పిదప షోడశోపచార పూజను చేయవలెను. షోడశోపచారములనగా ధ్యాన, ఆవాహన, ఆసనం,అర్ఘ్యం,పాద్యం,ఆచమనీయం,స్నానం,వస్త్రం, యజ్ఞోపవీతం, గంధం, పుష్పం, ధూపం, దీపం, నైవేద్యం, తాంబూలం, నమస్కార ప్రదక్షిణములు మొదలగునవి.

షోడశోపచార పూజా ప్రారంభః

**ధ్యానం :**

శ్లో॥ తులస్యమృత జన్మాసి సదాత్మ కేశవప్రియే,
కేశవార్చనయోగ్యేమే వరదా భవ సర్వదా॥

ఓం శ్రీతులసీ సహిత విష్ణు నమః ధ్యాయామి - ధ్యానం సమర్పయామి

అని తులసీ సహిత విష్ణు మనస్సున ధ్యానించి నమస్కరించ వలెను.

**ఆవాహనం :**

శ్లో॥ కృష్ణానందాశ్రు సంభూతే వరదే తులసీస్వయం
త్వామద్యావాహయామ్యార్యే కమలాపతివల్లభే.

ఓం శ్రీతులసీ సహిత విష్ణు నమః ఆవాహయామి. ఆవాహనార్థం అక్షతాం సమర్పయామి. అనగా మనస్ఫూర్తిగా దేవుని మన ఇంట్లోకి ఆహ్వానించడం. అట్లు మనస్సున స్మరిస్తూ అక్షతలు దేవునిపై వేయవలెను.

**ఆసనం :**

శ్లో॥అనేకహార సంయుక్తం సువర్ణమణి సంయుతం
రత్న సింహాసనం దివ్యం ప్రీత్యర్థం ప్రతి గృహ్యతామ్.

Telugu vratalu -
www.greatertelugu.com


ఓం శ్రీతులసీ సహిత విష్ణు నమః నవరత్న ఖచిత సింహాసనం సమర్పయామి. సింహాసనార్థం అక్షతాం సమర్పయామి.దేవుడు కూర్చుండుటకై మంచి బంగరుపీట వేసినట్లు అనుకుంటూ అక్షతలు వేయవలెను.

**అర్ఘ్యం :**

శ్లో॥క్షీరోదధి సముత్పన్నే దేవాసుర సుపూజితే,
విష్ణుప్రియే మయాదత్తం గృహాణర్ఘ్యం నమోస్తుతే॥

ఓం శ్రీ తులసీ సహిత విష్ణు నమః హస్తౌః అర్ఘ్యం సమర్పయామి.

దేవుడు చేతులు కడుగుకొనుటకై నీళ్ళిస్తున్నామని మనసున తలుస్తూ, ఉద్ధరిణితో నీరు వేరొక గిన్నెలో వదలవలయును.

**పాద్యం :**

శ్లో॥ పద్మనాభ ప్రియేదేవి పాద్యమేతన్మయార్పితం,
సంగృహాణ శుభే శ్యామే వరదే లోకపావని॥

ఓం శ్రీ తులసీ సహిత విష్ణు నమః పాదౌః పాద్యం సమర్పయామి.

దేవుడు కాళ్లు కడుగుకొనుటకు నీరు ఇస్తున్నామని మనసున అనుకుంటూ పువ్వుతో పంచపాత్రలోని నీరు అదే గిన్నెలో ఉద్ధరిణెతో వదలవలెను.

**ఆచమనీయం :**

శ్లో॥ ఏలాలవంగ కర్పూర చందనాద్యైస్సువాసితం,
పానీయం చ మయానీతం సమ్యగా చమ నీయకమ్॥

ఓం శ్రీ తులసీ సహిత విష్ణు నమః ఆచమనీయం సమర్పయామి.

అంటూ దేవుని ముఖముకడుగుకొనుటకై నీళ్ళిస్తు న్నామని మనమున తలుస్తూ పైన చెప్పిన పాత్రలో ఉద్ధరిణెతో ఒకమారు నీరు వదలవలెను.

**సూచన :**

అర్ఘ్యం, పాద్యం, ఆచమనం మొదలగు వాటికి ఉద్ధరిణెతో నీరు వేరొక పాత్రలో వదలవలెను. అరివేణం(పంచపాత్రకు క్రిందనుంచు పళ్లెము) లో వదలరాదు.

**మధుపర్కం :**

శ్లో॥ఓం శ్రీ తులసీ సహిత విష్ణు నమః మధుపర్కం సమర్పయామి

అనిస్వామివారికిస్నానంచేయుటకువస్త్రమిచ్చుచున్నామనితలుస్తూ, ఈ మధుపర్కంను ఆయన ప్రతిమకు అద్దవలెను.

Telugu vratalu -
www.greatertelugu.com


(ప్రత్తిని పెద్దబొట్టుబిళ్ళ సైజులో గుండ్రముగా చేసి నీటిలో తడిపి ఆపైన రెండువైపులా పసుపులో అద్ది ఉంచుకొన్నదాన్ని మధుపర్కం అంటారు).

**పంచామృతస్నానం :**

శ్లో॥ క్షీరాజ్యేక్షురసైః పుష్యైర్దధ్యాచ మధునాతథా,
పంచామృతైః స్నాపయిష్యే తులస్యైతే నమోనమః.

ఓం శ్రీతులసీ సహిత విష్ణు నమః పంచామృత స్నానంసమర్పయామిఅని స్నానమునకు పంచామృతములతో కూడిన నీరు ఇచ్చునట్లు భావించి ఆవునెయ్యి, ఆవుపాలు, ఆవు పెరుగు, తేనె, పంచదార కలిపిన పంచామృతమును స్వామిపై ఉద్ధరిణెతో చల్లవలెను.

**శుద్ధోదక స్నానం :**

శ్లో॥ సుశీ తలంసుప్రసన్నం సర్వౌషధిసమన్వితం,
మాయాహ్వాతజలందేవిస్నానం కురుహరిప్రియే॥

ఓం శ్రీ తులసీ సహిత విష్ణు నమః శుద్ధోదకస్నానం సమర్పయామి. పంచపాత్రలోని శుద్ధ నీటిని పువ్వుతో దేవునిపై చల్లవలెను.

**వస్త్రయుగ్మం :**

శ్లో॥ పీతవస్త్రయుగందేవి సర్వాభీష్టప్రదాయిని,
సర్వలక్షణసంపన్నే శుభతే ప్రదదామ్యహం॥

ఓం శ్రీ తులసీ సహిత విష్ణు నమః వస్త్రయుగ్మం సమర్పయామి (యుగ్మమనగా రెండు) అనుచు వస్త్రమును (ప్రత్తిని పెద్దబొట్టుబిళ్ళ సైజులో గుండ్రముగా చేసి నీటిలో తడిపి ఆపైన రెండువైపులా కుంకుమలో అద్దినచో అది వస్త్రమగును. ఇటువంటివి రెండు చేసుకొనవలెను) స్వామివారి ప్రతిమకు అద్దవలెను.

**యజ్ఞోపవీతం :**

శ్లో॥ఓం శ్రీతులసీ సహిత విష్ణు నమః ఉపవీతం సమర్పయామి
అనగా జందెమును ఇవ్వవలెను. ఇదియును ప్రత్తితో చేయవచ్చును. ప్రత్తిని తీసుకొని పసుపుచేత్తో బొటన వ్రేలు, మధ్య వ్రేలితో మధ్య మధ్య నలుపుతూ పొడవుగా చేసి, కుంకుమ అద్దవలెను. దీనిని పురుషదేవతా పూజకు మాత్రమే సమర్పించవలెను.

గంధం :

శ్లో॥ చందనాగరు కర్పూర మృగనాభి సమన్వితం,
గంధం గృహాణదేవేశిదేవదేవాంగ భూషణే॥

Telugu vratalu - www.greatertelugu.com


ఓం శ్రీతులసీ సహిత విష్ణు నమః గంధాన్ సమర్పయామి. ముందుగా తీసిపెట్టుకున్న గంధమును కుడిచేతి ఉంగరం వ్రేలుతో స్వామివారి ప్రతిమపై చల్లవలెను.

**ఆభరణం :**

శ్లో॥ స్వభావ సుందరాంగాయ నానాశక్త్యాశ్రయాయతే ।
భూషణాని విచిత్రాణి కల్పయా మ్యమరార్చిత ॥

ఓం శ్రీతులసీ సహిత విష్ణు నమః ఆభరణాన్ సమర్పయామి అని స్వామికి మనము చేయించిన ఆభరణములను అలంకరించవలెను.లేనిచో అలంకరణార్థం అక్షతాన్ సమర్పయామి అని అక్షతలు స్వామిపై వేసి ఆభరణాన్ సమర్పయామి అని నమస్కరించవలెను.

**అక్షతలు :**

శ్లో॥శాలీయా చంద్రవర్ణాంశ్చ హరిద్రామిశ్రితాశుభా
అక్షతాంశ్చార్చయేత్తుభ్యం గృహాణశ్రీహరిప్రియే॥

ఓం శ్రీ తులసీ సహిత విష్ణు నమః అక్షతాన్ సమర్పయామి.

(అక్షతలకు కొద్ది బియ్యమును తడిపి పసుపువేసి కలుపవలెను) అక్షతలు తీసుకొని స్వామివారి ప్రతిమపై చల్లవలెను.

**పుష్ప సమర్పణ :**

శ్లో॥ అక్షతాన్ - మయాదత్తమిదం పుష్పంతులసీదళసంయుతం,
మాల్యం గృహాణ దేవేశివరదే విష్ణువల్లభే॥

శ్రీతులసీ సహిత విష్ణు నమః పుష్పాణి సమర్పయామి. స్వామివారికి పువ్వులతో అలంకారము చేయవలెను. పువ్వులను స్వామిపై వేసి నమస్కరించవలెను.పిదప అథాంగపూజను చేయవలెను. ఈ క్రింది నామాలను చదువుచు పుష్పములతోగాని, పసుపు కుంకుమలతోగాని స్వామిని పూజించవలెను.

**అథాంగపూజ**

తులస్యై నమః పాదౌ పూజయామి
విష్ణుప్రియాయై నమః గుల్ఫౌ పూజయామి
రంభోర్వై నమః ఊరూ పూజయామి
క్షీరాబ్ధి తనయాయై నమః కటిం పూజయామి
సకలసుర పూజ్యా యై నమః నాభిం పూజయామి

Telugu vratalu - www.greatertelugu.com

ఇందిరాయై నమః ఉదరం పూజయామి
బృందావన వాసిన్యై నమః పూజయామి
మహాలక్ష్మై నమః స్తనౌ పూజయామి
సుభుజాయై నమః భుజౌ పూజయామి
పద్మహస్తాయై నమః హస్తౌ పూజయామి
సుముఖాయై నమః ముఖం పూజయామి
రమాయై నమః లలాటం పూజయామి
ఇందు సోదర్యై నమః శిరః పూజయామి
శ్రీతులస్యై నమః సర్వాణ్యంగాని పూజయామి.
తరువాత అష్టోత్తర శతనామావళి పూజ. దీనియందు 108 మంత్రములుండును.
ఈ మంత్రములను చదువుచు పుష్పములతోగాని, పసుపు కుంకుమలతోగాని స్వామిని పూజించవలెను.
పిదప అగరువత్తిని వెలిగించి
ధూపం :
శ్లో॥ విష్ణుపూజాంకృత్వా శ్రీమహావిష్ణుపుష్పైరర్చయేత్,
చందనాగరు కర్పూర ఘృత గుగ్గుల సంయుతం,
గృహాణ ధూపం తులసీ వందేహం భక్తవత్సలే ధూపమాఘ్రాపయామి.
ఓం శ్రీతులసీ సహిత విష్ణు నమః ధూప మాఘ్రాపయామి. ధూపం సమర్పయామి.
అంటూ ఎడమచేత్తో గంట వాయిస్తూ కుడిచేత్తో అగరుబత్తిని తిప్పుతూ పొగను స్వామికి చూపవలెను.
దీపం:
శ్లో॥ ఘృతవర్తిఘదీప్తంతా మయార్పితమిదం శుభే
గృహాణమంగళం దీపం సర్వైశ్వర్య ప్రదాయినీ॥దీపం దర్శయామి.
ఓం శ్రీతులసీ సహిత విష్ణు నమః సాక్షాత్ దీపం దర్శయామి
అని మొదట్లో చెప్పిన విధంగా దీపారాధనలో వున్న అదనపు వత్తులలో ఒకదానిని తీసుకొని హారతి వెలిగించే దాంట్లో వేసి వెలిగించి గంట మ్రోగిస్తూ ఆ దీపం స్వామికి చూపుతూ పై శ్లోకమును చదువవలెను.

Telugu vratalu - www.greatertelugu.com


నైవేద్యం:

శ్లో॥ క్షీరంచగుడ సంయుక్తం సర్పిపాయుతమాదరాత్
మయానివేదితం భుంక్ష్వం తంచభక్ష్య సమన్వితం॥

ఓం శ్రీతులసీ సహిత విష్ణు నైవేద్యం సమర్పయామి అని ఒక బెల్లం ముక్క, పళ్ళు, కొబ్బరికాయ మొదలగునవి ఒక పళ్లెములోనికి తీసుకొని స్వామివద్దనుంచి దానిపై పువ్వుతో నీళ్లు చల్లుతూ ఎడమచేత్తో గంటవాయిస్తూ 'ఓం భూర్భువ స్సువః ఓం తత్ సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి, ధియోయోనః ప్రచోదయాత్, సత్యం త్వ ర్తేన పరిషించామి, (ఋతం త్వా సత్యేతపరిషించామి అని రాత్రి చెప్పవలెను) అమృతమస్తు అమృతోపస్తరణమసి, ఓం ప్రాణాయస్వాహా, ఓం అపానాయ స్వాహా, ఓం వ్యానాయ స్వాహా, ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా, మధ్యేమధ్యే పానీయం సమర్పయామి అంటూ ఆరుమార్లు చేతితో (చేతిలోని ఉద్ధరిణెతో) స్వామికి నివేదనం చూపించాలి. పిదప ఓం శ్రీతులసీ సహిత విష్ణునమః నైవేద్యానంతరం 'హస్తౌ ప్రక్షాళయామి'అని ఉద్ధరిణెతో పంచపాత్రలోని నీరు ముందు చెప్పిన అర్ఘ్యపాత్ర (పంచపాత్ర కాకుండా విడిగా చెంబులో పెట్టుకొనే నీళ్ల పాత్ర) లో వదలాలి. తరువాత 'పాదౌప్రక్షాళయామి'అని మరోసారి నీరు అర్ఘ్య పాత్రలో ఉద్ధరిణెతో వదలాలి. పునః శుద్ధాచమనీయం సమర్పయామి అని ఇంకొక పర్యాయం నీరు వదలాలి తదనంతరం

తాంబూలం:

శ్లో॥ పూగీఫలైశ్చ కర్పూరైర్నాగవల్లీదళైర్యుతం,
తాంబూలం గృహ్యతాందేవి వరదే భవశోభనే॥

ఓం శ్రీతులసీ సహిత విష్ణునమః తాంబూలం సమర్పయామి

అని చెబుతూ తాంబూలమును (మూడు తమలపాకులు, రెండు పోకచెక్కలు, అరటిపండు వేసి) స్వామివద్ద ఉంచాలి. తాంబూలం వేసుకున్నాక నోరు కడుక్కొనుటకు నీరుఇస్తున్నామనితలుస్తూ,'తాంబూలచరవణానంతరంశుద్ధఆచమనీయంసమర్పయామి'అంటూ ఉద్ధరిణెతో నీరు అర్ఘ్యపాత్రలో వదలాలి. పిమ్మట కర్పూరం వెలిగించి

నీరాజనం:

శ్లో॥ పద్మనాభం ప్రియేనిత్యం పద్మసంభవపూజితే
పద్మపత్రవిశాలాక్షి వరదాభవమేసదా॥

Telugu vratalu - www.greatertelugu.com


ఓం శ్రీ తులసీ సహిత విష్ణు నమః కర్పూర నీరాజనం సమర్పయామి

అని కర్పూర బిళ్ళలు హారతి కుందిలో వేసి ముందుగా దీపారాధనకు వెలిగించిన దీపంతో వెలిగించి, మూడుమార్లు త్రిప్పుచూ, చిన్నగా ఘంట వాయించవలెను. అనంతరం మళ్లీ పువ్వుతో నీరు హారతి కుంది చివర వదులుతూ ' కర్పూర నీరాజనానంతరం శుధ్ధాచమనీయం సమర్పయామి ' అని చెప్పి నీరాజనం స్వామివారికి చూపించి తరువాత ఇంటిలోని వారందరూ హారతిని కళ్ళకుఅద్దుకోవాలి.

తరువాత అక్షతలు, పువ్వులు, చిల్లర డబ్బులు చేతితో పట్టుకొని,

మంత్రపుష్పం :

శ్లో॥ వ్రతపూర్తిం మహాకీర్తిం దివ్య స్ఫూర్తింహరిప్రియే
ప్రాప్తకామా ఇదం దేవి సౌవర్ణం పుష్పమర్చయే॥

సువర్ణ పుష్పం సమర్పయామి.

ఓం శ్రీ తులసీ సహిత విష్ణు నమః యథాశక్తి మంత్రపుష్పం సమర్పయామి అని చెప్పుకొనిఅక్షతలు,పువ్వులు,చిల్లరస్వామివద్దఉంచవలెను. పిమ్మట ఈ దిగువ మంత్రం జపిస్తూ మూడుసార్లు ప్రదక్షిణలు చేయాలి.

ప్రదక్షిణం :

శ్లో॥ ప్రదక్షిణం కరిష్యామి సతతం మోదకప్రియ,
నమస్తే విఘ్న రాజాయ నమస్తే విఘ్ననాశన ॥

శ్లో॥ ప్రమధగణ దేవేశ ప్రసిద్ధే గణనాయక,
ప్రదక్షిణం కరోమి త్వా మీశపుత్ర నమోస్తుతే ॥

శ్లో॥ యానికానిచ పాపాని జన్మాంతర కృతానిచ
తానితాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదేపదే ॥

ఓం శ్రీ తులసీ సహిత విష్ణు నమః ఆత్మ ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి.

శ్రీ స్వామికి చేతిలో అక్షతలు, పువ్వులు తీసుకొని లేచి నిలబడి మూడు సార్లు ఆత్మప్రదక్షిణ చేసి (అనగా తమలో తాము చుట్టూ తిరిగి) పిమ్మట సాష్టాంగ నమస్కారం చేసి (మగవారు పూర్తిగా పడుకుని తలను నేలకు ఆన్చి, ఆడువారు మోకాళ్లపై పడుకుని కుడికాలు ఎడమకాలుపై వేసి) తరువాత స్వామిపై చేతిలోనున్న అక్షతలు, పువ్వులు చల్లి మరల తమ స్థానమున ఆసీనులై నమస్కరించుచూ

Telugu vratalu -
www.greatertelugu.com


**పునఃపూజ :**

ఓంతులసీ సహిత విష్ణు నమః పునఃపూజాంచ కరిష్యే

అని చెప్పుకొని, పంచపాత్రలోని నీటిని చేతితో తాకి, అక్షతలు స్వామిపై చల్లుతూ ఈక్రింది మంత్రములు చదువుకొనవలెను.

**విశేషోపచారములు :**

ఛత్రం ఆచ్ఛాదయామి, చామరం వీజయామి, నృత్యం దర్శయామి, గీతం శ్రావయామి, వాద్యం ఘోషయామి, సమస్త రాజోపచార, శక్త్యోపచార, భక్త్యోపచార పూజాం సమర్పయామి అనుకొని, నమస్కరిస్తూ ఈక్రింది శ్లోకమును చదువుకొనవలెను.

**పూజాఫల సమర్పణమ్ :**

శ్లో॥ యస్యస్మృత్యాచ నామోక్త్యా తపం పూజా క్రియాదిషు

యానసంపూరతాంయాతి సద్యోవందే తమచ్యుతమ్

మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం మహేశ్వర ।

యత్పూజితం మయా దేవ పరిపూర్ణం తదస్తుతే ॥

అనయా ధ్యానావాహనాది షోడశోపచార పూజయాచ భగవాన్ సర్వాత్మకః శ్రీతులసీ సహిత విష్ణు సుప్రీత స్సుప్రసన్నో వరదో భవతు.

ఏతత్ఫలం శ్రీతులసీ సహిత విష్ణు అర్పణమస్తు అంటూ అక్షతలు నీటితోపాటు అరవేణంలోవదలవలెను.పిమ్మట'శ్రీతులసీసహితవిష్ణు ప్రసాదం శిరసాగృహ్ణామి' అనుకొని స్వామివద్ద అక్షతలు తీసుకొని తమ తమ తలలపై వేసుకొనవలెను. ఆ పిదప పసుపు గణపతి ఉన్న పళ్లెము నొకసారి పైకి ఎత్తి తిరిగి క్రింద ఉంచి పళ్లెములో ఉన్న పసుపుగణపతినితీసిదేవునిపీఠముపైనుంచవలెను. దీనిని ఉద్వాసన చెప్పటం అంటారు. ఓం శ్రీతులసీ సహిత విష్ణునమః యథాస్థానం ప్రవేశయామి. శోభనార్థం పునరాగమనాయచ అని ఉద్వాసన పలుకుతారు.

పూజావిధానం సంపూర్ణమ్.

**తీర్థ ప్రాశనమ్ :**

శ్లో॥ అకాల మృత్యుహరణం సర్వవ్యాధి నివారణమ్ ।

సమస్త పాపక్షయకరం శ్రీతులసీ సహిత విష్ణు పాదోదకం పావనం శుభమ్ ॥

అని తీర్థమును చేతిలో వేసుకొని మూడుమార్లు నోటిలోనికి తీసుకొనవలెను.

Telugu vratalu - www.greatertelugu.com

# మథన ద్వాదశీ వ్రతకల్పము

## వ్రతకథా ప్రారంభము

సూతుడు శౌనకాది మహర్షులను చూచి ఇలా అనెను. ఓ మునివర్యులారా! ఒక ఉత్తమమైనవ్రతమును గూర్చి చెప్పెదను వినుము. అని ఇలా చెప్పటం మొదలుపెట్టెను. శ్రీకృష్ణుడు ఒకసారి తన భార్య ఐన సత్యభామతో కూడ వనములో విహరించుటకు (తిరుగుటకు) బృందావనమునకు పోయెను.అపుడు నారదమహాముని శ్రీకృష్ణుని దర్శించుటకు(చూచుటకు) బృందావనమునకు వచ్చెను. వెంటనే శ్రీకృష్ణుడు నారదునికి అర్ఘ్య, పాద్య, ఆసనములచే యథావిధిగా పూజించి ఇట్లుపలికెను.

ఓమునీంద్రా! మీరు క్షేమమా మీరు సకల లోకములు తిరుగుచుండువారు. సర్వము తెలుసుకొనువారు కావున లోకమున ఏదైనా విశేషము ఉన్నచో మాకు తెలుపవలెను. అనగా విని నారదుడు ఇలా పలికెను. ఓ యశోదనందనా! నేను ఇపుడే బ్రహ్మలో కమునుండి వచ్చుచున్నాను. బ్రహ్మ తన భార్యయగు సరస్వతి దేవికి ఒక ఉత్తమమైన వ్రతమును గూర్చి చెప్పెను. ఆ వ్రతము చెప్పెదను వినుము. ఆవ్రతము ఆచరించు (చేయు) పతివ్రతా శిరోమణులకు సకల సౌభాగ్యములు, పుత్రులు, పౌత్రులు కల్గుదురు. ఆవ్రతము ఆశ్వయు శుక్ల పక్షేకాదశి రోజున ఉపవాసము (అంటే రోజంతా భోజనం చేయకుండా) ఉండి మంచి మనసు కలవారై తులసీ సహిత శ్రీమహావిష్ణువును పూజించవలయును.మరియుపంచపద్మములు(అనగాఐదుముగ్గులువేసి,ఐదు తామర పూవులనుపెట్టి,ఐదుదీపములు పెట్టి, గంధంపుష్ప ధూప దీపాదులను ఐదు విధములైన నైవేద్య తాంబూలమును ఇచ్చి, ప్రదక్షిణ నమస్కారములను చేయవలెను.

ఇట్లు ఆశ్వయుజ శుద్ధేకాదశి మొదలుకొని నెలరోజులవరకు పూజ చేయుచూవచ్చి, కార్తీక శుద్ధ ఏకాదశి నాడు (ఉపవాసము అనగా ఆరోజు భోజనం చేయకుండా ఉండుట) ఇలా ఉపవాసము ఉండి, ఇంతకు ముందు చెప్పిన విధముగా తులసిని పూజించవలెను. తులసీ సహిత విష్ణువును పూజించవలెను. రాత్రంతా జాగారము(అనగా నిదురమేల్కొని ఉండుట) తరువాత 'ద్వాదశి' రోజున ఉదయముననే స్నానము చేసి, శుభ్రమైన వస్త్రములు ధరించి (కట్టుకొని) ఒక మానిక (అనగా ఒక కిలో) బియ్యపుపిండితో మూడు పిష్టకములు చేసి, ఒకటి 'తులసి' కి నైవేద్యం చేసి, బ్రాహ్మణునకు ఒకటి ఇచ్చి, మిగిలిన ఒక ముద్దను, రోటియందు (అంటే చెట్నీ చేసుకొనుటకు రాయితో చేసినదానిని రోలు అందురు) వేసి, అందులో పాలుపోసి, చెఱకు గడలు కొద్దిగావేసి దంచవలయును.

Telugu vratalu -
www.greatertelugu.com


ఇలా దంచిన ఆ క్షీర బిందువులు(అనగా పాల చుక్కలు) ఎన్ని దంచుతున్నవారి శరీరమున పడుతున్నవో అన్ని సంవత్సరములు స్వర్గలోకమునందు ఉండెదరు అని చెప్పగా విని శ్రీకృష్ణమూర్తి ఇట్లు పలికెను.ఓ నారదమునీ! ఆవ్రతము ఎవ్వరు చేసి, ఏమి ఫలము పొందిరి అనగా విని నారదుడు ఇలా చెప్పెను.

ఓ దేవీ నందనా! పూర్వము ఉత్తరదేశమందు వేద శాస్త్రములను ఎఱిగినవాడగు దేవదత్తుడుఅనుఒకబ్రాహ్మణుడుకలడు.తనకుసంతానములేకపోవుటచే,త్రైలోక్యపావనుడైన విష్ణుమూర్తిని గూర్చి తపస్సు చేయుటకు ఒక మహా అరణ్యమున (అడవి)కిపోయి ఒక గుంట వద్ద కూర్చుండి, మహా ఘోరమైన తపస్సు చేసెను. తరువాత విష్ణుమూర్తి వృద్ధ బ్రాహ్మణరూపంలో(అనగాఒకముసలిబ్రాహ్మణవేషంవేసుకొని)అతనికిప్రత్యక్షమయ్యెను. ఓ బ్రాహ్మణులలో ఉత్తమమైనవాడా నీవు ఎందుకు ఇలాంటి ఘోరమైన తపస్సు చేస్తున్నావు. అని అడుగగా; ఆ 'బ్రాహ్మణుడు' శ్రీమన్నారాయమూర్తికి ప్రదక్షిణ నమస్కారము చేసి, ఓ శ్రీమహావిష్ణు! మీ పాదములు (అనగాకాళ్లు) దర్శించుట (అనగా చూచుట) చేత నాజన్మము సఫలమైనది. నేను కృతార్థుడను ఐతిని (అనగా ధన్యుడనైతిని) అని అనేక విధములు స్తోత్రము చేసి నిలచి వున్న బ్రాహ్మణుని చూచి, ఓ బ్రాహ్మణోత్తమా! నీకు కావలసిన'వరం' కోరుకోమని అనగా ఆ దేవదత్తుడు ఇలా అనెను.ఓ వాసుదేవా! "అపుత్రస్యగతిర్నాస్తి' అని ధర్మశాస్త్రములు చెప్పుచున్నవిగదా! పుత్రులు లేనివారి కి ( అనగా కొడుకులు లేని వారికి) గతిలేదుకదా! కావున నాకు పుత్రుడు కలుగునట్లు అనుగ్రహింపుము. అని ప్రార్థింపగా శ్రీమహావిష్ణువు ఇలా పలికెను. ఓ బ్రాహ్మణుడా! 'ఆయువు' లేని కుమారుని ఐననూ, విధవ ఐన కూతురును ఐననూ ఇచ్చెదను. ఈ ఇద్దరిలో నీకు ఎవరు ఇష్టమో చెప్పుము అనగా అతడు ఇంటికిపోయి భార్యను అడిగి తెలుసుకొని వచ్చి, చెప్పెదను అని చెప్పి అతడు ఇంటికి వెళ్లి భార్యను అడిగి తెలుసుకొనక, ఆలోచింపక 'విధవ' అగు కూతురు కలుగునట్లు కోరుకోమనిన ఆబ్రాహ్మణుడు మరల 'గుంట' దగ్గరకు వచ్చి కమలనాధుడైన శ్రీహరికి నమస్కరించి కుమార్తె కలుగునట్లు వరము ఇమ్మని అడుగగా శ్రీహరి అలాగే అని భర్తృ విహీన అగు కుమార్తె (అనగా విధవ) కూతురు కలుగుగాక అని ఆశీర్వదించి అంతర్ధానమయ్యెను (వెడలిపోయెను) తరువాత దేవదత్తుడు ఇంటికి వచ్చి సుఖముగా ఉండెను. తరువాత కొన్ని రోజులకు ఆ దేవదత్తుని భార్య గర్భవతి ఐనది పదవ నెల ఒక కుమార్తెను కన్నది.

Telugu vratalu - www.greatertelugu.com


ఆ బాలిక రోజురోజుకి వృద్ధి చెందుచుండెను. వివాహ కాలము వచ్చినవెంటనే ఆమె తండ్రిఐన దేవదత్తుడు ఒక చిన్న బ్రాహ్మణునక ఆమెను ఇచ్చి వివాహము జరిపించెను. ఇట్లు పెళ్ళి జరిగిన రెండు, మూడు నెలలకే ఆమె భర్త చనిపోయెను.తరువాత కొన్ని రోజులలోనే ఆమె తల్లి తండ్రులు కూడా చనిపోయిరి.

తరువాత విధవ ఐన ఆమె తన తండ్రి ఇంటిలోనే ఉండి ధర్మము చేయక ఇంటికి వచ్చే భిక్షుకులకు (బిచ్చగాళ్ళు) "నాస్తినారాయణ, నాస్తి నారాయణ" అని చెప్పుచూ 'భిక్షము' పెట్టక కఠినురాలై ఉండెను.

ఇలా ఉండగా ఒకరోజు శ్రీకృష్ణమూర్తి తన మనస్సున ఇలా అనుకొనెను ఓహో ఈ విధవ ఇంత దయలేనిదై ఉన్ననూ నారాయణస్మరణము(అంటే నామము, పేరు) ను మాత్రము వదలక తలుచు చున్నది అని సంతోషించి బ్రాహ్మణరూపము ధరించి, ఆ విధవ స్త్రీ ఇంటికి వచ్చి భిక్ష పెట్టుమని అడుగగా ఆ నిర్ధయురాలు నాస్తి నారాయణ అని చెప్పెను. వెంటనే ఆ బ్రాహ్మణ వేషము ధరించిన వైకుంఠధాముడు ఇట్లు పలికెను.

ఓ అమ్మా! ప్రాతః కాలమునందు (అంటే ఉదయముననే) అతిథివచ్చిన ఏల అవమానించుచున్నావుఅనగాఆ 'విధవ' కోపముతో బ్రాహ్మణ వేషము వేసుకుని వచ్చిన జగద్రక్షకుని భిక్షాపాత్రపై తాను ఇల్లు అలుకుచున్న పాత గుడ్డను విసిరివేసెను.వెంటనే ఆ బ్రాహ్మణుడు అవతలకు పోయి, తన భిక్ష మెత్తుకునే పాత్ర చూచుకొనగా అలుగు గుడ్డ తోటి ఒక కందిగింజ ఉండెను. వెంటనే ఆ నారాయణమూర్తి ఆ కందిగింజను నేలలో పాతి (అనగా మొలచునట్లు చేసి) వైకుంఠము నకు పోయెను. తరువాత కొద్దిరోజులకు ఆ కంది గింజ పెద్ద చెట్టుగా ఆకులు, పూలు, కాయలతో నిండి ఉండెను. 'విధవ' కొన్ని రోజులకు చనిపోయి, పురుగు జన్మెత్తి, ఆ కంది చెట్టుపై ఆకులను తినుచుండెను. వెంటనే ఆ బ్రాహ్మణుడు అవతలకు పోయి, తన భిక్ష మెత్తుకునే పాత్ర చూచుకొనగా అలుగు గుడ్డ తోటి ఒక కందిగింజ ఉండెను. వెంటనే ఆ నారాయణమూర్తి ఆ కందిగింజను నేలలో పాతి (అనగా మొలచునట్లు చేసి) వైకుంఠము నకు పోయెను. తరువాత కొద్దిరోజులకు ఆ కంది గింజ పెద్ద చెట్టుగా ఆకులు, పూలు, కాయలతో నిండి ఉండెను. 'విధవ'కొన్నిరోజులకుచనిపోయి,పురుగుజన్మెత్తి,ఆకందిచెట్టుపైఆకులను తినుచుండెను.

ఇలా ఉండగా కొన్నిరోజులకు జగన్నాథుడు అనగా శ్రీమన్నారాయణుడు మహాలక్ష్మి తోకూడి పురుగైఉన్న 'విధవస్త్రీ' ఉండు స్థలమునకు వచ్చి, ఓ కీటకమా! బాగున్నావా అనిన వెంటనే ఆ పురుగు, ఓ జగదీశ్వరా! నీకు తెలియని విషయము ఏమి ఉన్నది!

Telugu vratalu -
www.greatertelugu.com


ఇలాఆకులనుతినుచున్నానుఅనగాలక్ష్మిదేవిభర్తఐనశ్రీ విష్ణువును చూచి, ఓ ప్రాణానాథా! ఈమెకు ఈ పురుగు జన్మవచ్చుటకు కారణము ఏమి అని అడుగగా.నారాయణమూర్తి ఆ పురుగు విధవ స్త్రీ గా ఉన్నది మొదలుకొని, దానికి పురుగు జన్మము కలిగిన వరకు ఉన్న మొత్తము కథను శ్రీమహాలక్ష్మికి చెప్పగా ఆమెవిని, ఈ కీటక జన్మము ఎలా ఈమెకు తొలగును అని లక్ష్మీదేవి మరల అడుగగా'విష్ణుమూర్తి' ఇలా చెప్పెను.

ఓ శ్రీమహాలక్ష్మీ! యీ పురుగుకు కార్తీక శుద్ధ ద్వాదశి రోజున చేసిన వ్రతము యొక్క ఫలమునందు కొంచెము ఇచ్చిన పురుగు జన్మము తొలగిపోవును అనిన శ్రీమహాలక్ష్మి వెంటనే ఆ ఫలమును ఆమెకు ఇచ్చెను. వెంటనే ఆ పురుగు స్త్రీ రూపము ధరించి (అనగా వేసుకుని) లక్ష్మీ నారాయణులకు ప్రదక్షిణ నమస్కారములు చేసి, లక్ష్మీదేవితో ఇలా పలికెను. ఓ జగజ్జననీ! ఈ వ్రతము నేను కూడా చేసెదను. నాకు ఈ వ్రతమును గూర్చి చెప్పుము. అని అనేకవిధముల ప్రార్థింపగా మహాలక్ష్మి ఇలా చెప్పెను.

ఓ స్త్రీ రత్నమా! కార్తిక శుద్ధ ఏకాదశి నాడు ఉపవాసము చేసి (అనగా ఆరోజున భోజనం చేయక ఉండుట) 'తులసి చెట్టు' ఉన్నచోట ఐదు రంగుల ముగ్గుల చేతను, ఐదు పద్మముల చేతను (ఐదు పూవుల చేతను) అలంకరించి, ధూప దీపనైవేద్యములచేత తులసిని పూజించి, ఆ రాత్రి పురాణముమొ॥న మంచి గ్రంథములను (అనగా పుస్తకములను) చదివి, జాగరణ చేసి, శుభ్రమైన వస్త్రములను ధరించి (వేసుకుని) మొదటి రోజు లాగానే తులసికి పూజ చేసి, భియ్యపుపిండి తో మూడు ముద్దలుచేసి, ఒకటి తులసికి నైవేద్యము పెట్టి, ఒకటి బ్రాహ్మణునికి ఇచ్చి, మిగిలిన ఒకటి రోటిలో వేసి, పాలుపోసి ముత్తైదువులతో కూడి పాటలుపాడుచూ చెఱకుగడలచే దంచ వలెను. (ఇక్కడ రోలు అనగా పచ్చడి చేసుకునేందుకు వీలుగా రాయితో చేసినది) తరువాత బ్రాహ్మణులను, ముత్తైదువులను, పూజించి, దక్షిణ తాంబూలము ఇచ్చి పిండివంటలు, పాయసములతో కూడిన భోజనమును పెట్టి, తాను కూడా భోజనం చేయవలెను. ఇలా ఐదు సంవత్సరములు వ్రతము ఆచరించవలెను. (అనగా చేయవలెను) వ్రతము ముందైననూ, వ్రతము తరువాతఐననూఉద్యాపనముచేయవలెను.ఉద్యాపన చెప్పెదను వినుములక్ష్మీనారాయణులప్రతిమలను (అనగా బొమ్మలను) తమ శక్తి కొలది (బంగారం, వెండి, రాగి మొ॥గు ఏ లోహములతో నైననూ తమ శక్తి కొలది చేయించవచ్చును) చేయించి శుభ్రమైన స్థలమునందు చక్కగా అలికి ముగ్గులు పెట్టి,

Telugu vratalu -
www.greatertelugu.com

అందుఐదుమానికలు(అనగాఐదుకిలోలు)తెల్లబియ్యముపోసి,దానిలోలక్ష్మీనారాయణుల బొమ్మలను, ఉంచి, ప్రాణప్రతిష్ఠ చేసి (అనగా సంకల్పము, ఆచమనములతో కూడిన కేశవనామములుచదివి,పిదప ప్రాణప్రతిష్ఠాపన మహామంత్రమును ఇలా చదువ వలెను. ఓం అస్యశ్రీప్రాణప్రతిష్ఠాపన మహామంత్రస్య బ్రహ్మవిష్ణుమహేశ్వరాఋషయః, ఋగ్యజసామాథర్వణాని ఛందాంసిప్రాణః శక్తిః పరాదేవతా, హ్రాం బీజం, హ్రీంశక్తిః, క్రోంకీలకం శ్రీమన్నారాన ప్రాణప్రతిష్ఠాజపే వినియోగ.

కరన్యాసం :

హ్రాం అంగుష్ఠాభ్యాం నమః

హ్రీం తర్జనీభ్యాంనమః

హ్రూం మధ్యమాభ్యాం నమః

హ్రైం అనామికాభ్యాం నమః

హ్రౌం కనిష్ఠికాభ్యాం నమః

హ్రః కరతలకర పృష్ఠాభ్యా నమః

అంగన్యాసం:

ఓం హ్రాం హృదయాయనమః

హ్రీం శిరసేస్వాహా

హ్రూం శిఖాయైవషట్

హ్రైం కవచాయ హుం

హ్రౌం నేత్రాత్రయాయ వౌషట్

హ్రః అస్త్రాయఫట్

భూర్భువస్సువరోం ఇతి దిగ్బంధః

ఈ విధముగ ప్రాణప్రతిష్ఠ చేసి, బొమ్మలకు వేర్వేరుగా కొత్త వస్త్రములను కట్టి, గంధముపూలు అక్షతల చేత ఇంకా ధూపము దీపము నైవేద్యములచేత ఇంకా అనేక ఉపచారముల (సేవల) చేత లక్ష్మీనారాయణులను పూజించి, ఐదు ప్రదక్షిణములు ఐదు నమస్కారములుచేసి,ఆరాత్రి పురాణము మొ॥న మంచి పుస్తకములను చదివి భోజనము చేయక, నిదురపోకుండా 'జాగరణ' ఈవిధంగా చేసి, మరునాడు ప్రాతః కాలమును నిద్రలేచి నదియందైననూ లేక ఇంటియందైననూ శుభ్రముగా స్నానము చేసి,

Telugu vratalu -
www.greatertelugu.com


మరలపూజచేసి,మంచిబ్రాహ్మణునకులక్ష్మీనారాయణుల బొమ్మలను దానం చేయవలెను. ఇద్దరు ముత్తైదువలను, పదిహేను (15) మంది బ్రాహ్మణులను వస్త్రాలంకార (అనగా బట్టలు ఇచ్చి) భోజనాదులచే అనగా సంతృప్తిగా భోజ.నం పెట్టి తరువాత బ్రాహ్మణ సమారాధన (అనగా వారిని సత్కరించి) తరువాత తాను కూడా బంధువులతో భోజనం చేయవలెను. ఇలాశక్తికొలదిఈవ్రతము యొక్క ఉద్యాపనము చేయవలెను. వ్రత ఉద్యాపన చేయని వారు పురుగుగా జన్మింతురు. కావున అన్ని కోర్కెలను నెరవేర్చు వ్రతము ఐన ఈ వ్రతము చేసినచో వారు ఈ లోకములో అన్ని ఐశ్వర్యములు అనుభవించి చివరకు స్వర్గమును చేరుదురు అని శ్రీమహాలక్ష్మి వ్రతమును గూర్చిచెప్పి అంతర్ధానమయ్యెను. (అనగా వెళ్ళిపోయెను) ఆ విధవ స్త్రీ కూడా మధనద్వాదశి వ్రతమును చేసి యిహలోకమున (అంటే ఈలోకములో)అన్ని సుఖములు అనుభవించి, పరమందు అనగా పైలోకములో విష్ణువు యొక్క సన్నిధి చేరుదురు. (దగ్గరకుపోవుదురు) ఈ వ్రతముయొక్క కథను శ్రద్ధ భక్తితో వినువారును, చదువువారును అన్ని పాపములనుండి విముక్తులై ఉత్తమపదమును పొందుదురు.